ChimataMusic.com

# మూడు బురుజుల కోట.. ముత్యాల తోట

**చిత్రం: సూత్రధారులు (1989)**

**పాడినవారు: S P బాలు, S P శైలజ**

**గీతరచయిత: C నారాయణరెడ్డి**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

లా లేలో లిల్లే లేలొ రామలా వొయ్ లాల అమ్మలాలో..
లా లేలో లిల్లే లేలొ రామలా వొయ్ లాల అమ్మలాలో॥

మూడు బురుజుల కోట.. ముత్యాల తోట..
ఒంగిట్లొ చిన్నారి బావకు.. మురిపాల తీట॥

మూడు బురుజుల కోట.. ముత్యాల తోట..
సందిట్లొ వయ్యారి మరదలికి.. సరసాల మూట॥

లా లేలో లిల్లే లేలొ రామలా వొయ్ లాల అమ్మలాలో..
లా లేలో లిల్లే లేలొ రామలా వొయ్ లాల అమ్మలాలో॥

**చరణం 1:**

ఓ ఓ..
ఇంతలేసి కళ్లున్న ఇంతి మనసు చేమంతా ముద్దబంతా చెప్పరాదా చిగురంత..

ఇంతలోనె చెప్పుకుంటె కొంటె వయసు అన్నన్నా వదిలేనా నన్నైనా నిన్నైనా??

ఇంతలేసి కళ్ళున్న ఇంతి మనసు చేమంతా ముద్దబంతా చెప్పరాదా చిగురంతా.. ఆ ఆ..
ఇంతలోనె చెప్పుకుంటె కొంటె వయసు అన్నన్నా వదిలేనా నన్నైనా నిన్నైనా??

కిన్నెరల్లె కన్నె పరువం.. కన్ను మీటి కవ్విస్తే..
వున్న వేడి వుప్పెనల్లే.. ఉరకలేసి ఊరిస్తే!!

లా లేలో లిల్లే లేలొ రామలా వొయ్ లాల అమ్మలాలో..
లా లేలో లిల్లే లేలొ రామలా వొయ్ లాల అమ్మలాలో!!

## చరణం 2:

ఓ ఓ..
గడుసు గాలి పడుచు మొగ్గ తడిమి పోతె కాయౌనా?? పండౌనా?? కామదేవుని పండగౌనా??
కాముడయ్య లగ్గమెట్టి కబురుపెడితె వారమేలా?? వర్జమేలా?? వల్లమాలినా వంక లేల??

గడుసు గాలి పడుచు మొగ్గ తడిమి పోతె కాయౌనా?? పండౌనా?? కామదేవుని పండగౌనా??
కాముడయ్య లగ్గమెట్టి కబురుపెడితె వారమేలా?? వర్జమేలా?? వల్లమాలినా వంక లేల??

ముసురుకున్న ముద్దులన్నీ.. మూడు ముళ్ళ గుత్తులైతే..
కలవరించు పొద్దులన్నీ.. కాలిపోని కౌగిలైతే!!

మూడు బురుజుల కోట.. ముత్యాల తోట..
సందిట్లొ వయ్యారి మరదలికి సరసాల మూట!!

లా లేలో లిల్లే లేలొ రామలా వొయ్ లాల అమ్మలాలో..
లా లేలో లిల్లే లేలొ రామలా వొయ్ లాల అమ్మలాలో!!

**లా లేలో లిల్లే లేలొ రామలా వొయ్ లాల అమ్మలాలో..**

**లా లేలో లిల్లే లేలొ రామలా వొయ్ లాల అమ్మలాలో‼**